క్లుప్తంగా

నియామకం


విజయ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని శివునిపల్లికి చెందిన చిగురు విజయ్‌కుమార్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం విజయ్‌కుమార్ ఘన్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం బలోపేతం కోసం తాను చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పదవితో తన బాధ్యత మరింతగా పెరిగిందని, మున్నూరుకాపు కుల సంఘం బలోపేతానికి, కులస్థులకు రావాల్సిన హక్కుల సాధనకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, జనగామ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా నారాయణ



మండలంలోని సముద్రాల గ్రామ కల్లుగీత కార్మిక గౌడ సంఘం అధ్యక్షుడిగా వీరగోని నారాయణగౌడ్ ఎన్నికయ్యారు. సముద్రాలలో ఆదివారం కల్లుగీత కార్మిక గౌడ సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా వీరగోని నారాయణ, ఉపాధ్యక్షుడిగా సముద్రాల యాదగిరి, సభ్యులుగా కన్న రాజు, వీరగోని నవీన్, మురళి, ఎల్లగౌడ్, పరశురాములు, రాజు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

నివాళి

జనగామ రూరల్: పట్టణంలోని 13 వార్డు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ తోట సుభాష్ తండ్రి జిల్లా మెస్త్రీల సంఘం గౌరవ అధ్యక్షుడు తోట ప్రకాశ్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. కాగా, ప్రకాశ్ మృతదేహానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



చిల్పూరు: లారీ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సాయిరాం లారీ ఓనర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు జక్కుల రాజశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, చిల్పూరు మండలం రాజవరం గ్రామానికి చెందిన చక్కుల రాజశేఖర్ రెండో సారీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా పడితం యాదగిరి, ఉపాధ్యక్షుడుగా సంగి రఘు, కోశాధికారిగా సంగి సతీష్, జనరల్ సెక్రటరీగా రాజు, జాయింట్ సెక్రటరీగా కుమార్, అసోసియేషన్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా దామెర రవి ఎన్నికయ్యారు. నవీన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నాలాలపై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో నాలాలపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి బోట్ల శ్రావన్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం అక్రమ నిర్మాణాలను ఆయన సందర్శించి మాట్లాడారు. అక్రమ నిర్మాణాలతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ఆయన వెంటన నాయకులు ఉన్నారు.

'మతోన్మాద బీజేపీ దేశానికి ప్రమాదం'

పాలకుర్తి: మతోన్మాద సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్న బీజేపీ దేశానికి ప్రమాదమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జిల్లా నాయకుడు సోమసత్యం అధ్యక్షతన చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో మహా సభ నిర్వహించారు. ముందుగా గుడివాడ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి జెండాను ఆవిష్కరించారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, రమేష్, సోమన్న, నాగయ్య, సారయ్య, సంధ్యారాణి, సంపత్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

బచ్చన్నపేట: మండలంలోని గంగాపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ కోరారు. ఆదివారం గ్రామంలో సీపీఎం మహా సభను ఇళ్ల రాములు అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామం నుంచి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అశోక్, రాములు, రమేష్, శాంతికుమార్, సిద్దయ్య, సుదర్శన్, పాండు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

సాక్షి నెట్‌వర్క్: రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆయా మండల కేంద్రాల్లో రాస్తారోకో నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారన్నారు.


లింగాలఘణపురం: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జఫర్‌గఢ్‌లో..


స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బచ్చన్నపేటలో..


చిల్పూరులో...

ఇంటింటికీ భగవద్గీత జ్ఞానం తప్పనిసరి

రఘునాథపల్లి: భగవద్గీత సకల శాస్త్రాల సమన్విత మని, ఇంటింటికీ ఆ జ్ఞానం తెలియజేయాలని జ్ఞాన ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామని జ్ఞాన వేదిక సభ్యులు దేవేంద్ర, పంచాంక్షరి, ఉపేందర్, రామ్‌రాజ్, యాదగిరి అన్నారు. మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్‌లో త్రైత సిద్ధాంత శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన భగవద్గీత, అనుబంధ గ్రంథములను ఆదివారం పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భగవద్గీత జ్ఞానం ఉండేదని, రాను రాను అధర్మాలు పెరిగిపోయి భగవద్గీత జ్ఞానాన్ని మరిచారన్నారు. దైవ గ్రంథం భగవద్గీత ప్రపంచంలోని ప్రతి మానవునికి అవసరమని, గీతలో ఉన్న ధర్మాలను ప్రతి ఒక్కరు ఆచరించి శ్రీకృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని వారు కోరారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు శంకర్, లక్ష్మినారాయణ, లింగస్వామి, సుధీర్, ధన్వంతరి, శాంతికుమార్, లత, ధనలక్ష్మి, సుకన్య, నర్సమ్మ, కవిత, వసంతి తదితరులు పాల్గొన్నారు.


భగవద్గీతను పరిచయం చేస్తున్న సమితి సభ్యులు

విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న హిందూ సంఘాల నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడిలోని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, విశ్వ హిందూపరిషత్, భజరంగ్‌దళ్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘన్‌పూర్‌లో ఆదివారం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై నిరసన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. సికింద్రాబాద్‌లో శాంతియుతంగా నిరసన ర్యాలీ చేస్తున్న హిందువులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం, అక్రమ కేసులు పెట్టడం అమానుషమన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ, విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

బచ్చన్నపేట: అన్నదాతలు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారి అన్నారు. మండల పరిధిలోని ఇటుకాలపల్లి, రామచంద్రాపురం, పడమటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్ గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ గుప్తాతో కలిసి ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యాన్ని విక్రయించిన డబ్బులు వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, నాయకులు మాసపేట రవీందర్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, ఆముదాల మల్లారెడ్డి, వేముల వెంకట్, బాల్నె రాజేశ్, ఎల్లయ్య, సీఈఓ బాలస్వామి, సిబ్బంది నరేందర్ రెడ్డి, నరేష్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.


ఇటుకాలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ శ్వేత

25నుంచి టెండర్ల స్వీకరణ

లింగాలఘణపురం: వచ్చే నెల 14నుంచి ప్రారంభమయ్యే జీడికల్ వీరాచల రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులకు ఈ నెల 25నుంచి టెండర్లు స్వీకరించనున్నట్లు ఈఓ వంశీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహోత్సవాల ఏర్పాట్లలో చలువ పందిళ్లు, లైటింగ్ అండ్ సౌండ్స్, రంగులు, సున్నాలు, పూజా, కిరాణం సామాను, కల్యాణోత్సవ బట్టల ఖరీదు, సపాయి పనులు, పరిసరాల పరిశుభ్రతకు చేయాల్సిన పనులతో పాటు లడ్డూ, పులిహోర అమ్ముకొనుటకు షీల్డ్ టెండర్లతో పాటు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాటాదారులు రూ.50వేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని ఈఓ వెల్లడించారు.

బీటీ రోడ్డు మంజూరు చేయండి



బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించాలని ఆ గ్రామ నాయకుడు నూకల నర్సింహారెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం జనగామలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ నూకల నవ్యా, నాయకులు పిడుగు మహేష్, నాగరాజు, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఓర్వలేక అసత్య ప్రచారం'

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజవవర్గంలో కాంగ్రెస్ పార్టీకి, పాలకురి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డిలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిగజారుడు విమర్శలు, అసత్యప్రచారం చేస్తున్నాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్‌ఎర్రబెల్లి రాఘవరావుతో కలిసి ఆయన మాట్లాడారు. కొడకండ్ల మండలం మొండ్రాయి గిర్నితండాకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని డాక్టర్ ప్రీతి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుంటుంబానికి రూ.40 లక్షల పరిహారంలో కేవలం రూ.10 లక్షలు ప్రీతి కుటుంబానిక అందజేసి, 30 లక్షలు కాజేసిన ఘనత ఎర్రబెల్లికే దక్కిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు దాడి చేయడం వల్లే కొండాపురం శివారు మేక తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త లకావత్ శ్రీనివాస్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. వీరమనేని యాకంతారావు, మాజీ ఎంపీపీలు గద్దం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, జలగం కుమార్,చిలువేరు కృష్ణమూర్తి, ఆదినారాయణ, లావుద్యా భాస్కర్ నాయక్, మూల వెంకటేశ్వర్లు, లోనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యనారాయణ, నాయకులు

సుభాష్‌చందర్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

- ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రముఖుల నివాళి
- టీపీసీసీ చీఫ్ ఫోన్‌లో పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నేత లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి (62) గుండెపోటుతో హఠాన్మరణం చెందిన విషయం విదితమే. సమాచారం అందుకున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపీ కడియం కావ్యలు ఫతేషాపూర్‌లోని మృతుడి స్వగృహంలో పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మృతుడి సోదరుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డికి ఫోన్‌చేసి పరామర్శించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బడికె శివరాజ్‌యాదవ్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు మారుజోడు రాంబాబు, పోకల శివకుమార్, కోళ్ల రవిగౌడ్, మేకల వరలక్ష్మినరేందర్, గంగిడి నర్సింహారెడ్డి, వై సుధాకర్, వేముల్ల సత్యనారాయణరెడ్డి, డాక్టర్ లక్ష్మినారాయణనాయక్, గాదె రమేష్, నామాల బుచ్చయ్య, మాసాన్‌పల్లి లింగాజీ, నీలం యువరాజు, గాదె మహేందర్‌రెడ్డి, చీమలపాటి రవీందర్, రాపోలు రామ్మూర్తి, తుమ్మ విజయమేరి, రంగోజు ఈశ్వరయ్య, గొట్టం భాస్కర్ రెడ్డి, రమేష్, దుబ్బాక నాగేష్, ఎండీ హయతలి, గాజులపాటి మహేందర్, మాలోత్ నర్సింహ, పోకల శ్రీనివాస్, కాసర్ల లక్ష్మయ్య, చింత నరేష్, ఎండీ గౌస్‌మియా, మేడిపల్లి నరేష్, గ్యార ఐలయ్య నివాళులర్పించారు. అంత్యక్రియల్లో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి, నాయకులు

పలువురికి సన్మానం

కొడకండ్ల: డీఎస్సీ-2024లో ఎంపికై మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్జీటీగా చేరిన వారిని స్థానికులు సన్మానించారు. భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నూతన ఉపాధ్యాయులను ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. సన్మానం పొందిన వారిలో ఉపాధ్యాయులు రాజశేఖర్, లావణ్య, రిదా నౌసిన్, పన్మటింటి శామ్యూల్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మాణిక్యాపురంలో...

లింగాలఘణపురం: మాణిక్యాపురంలో ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించిన గంట సత్యనారాయణ, అదేవిధంగా హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో హెడ్‌నర్సుగా ఉద్యోగం పొందిన చౌదరిపల్లి రాజుకు ఆదివారం మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సన్మానించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలింపూర్‌లో..

బచ్చన్నపేట: ఎస్జీటీగా ఉద్యోగం పొందిన మండలంలోని ఆలింపూర్ గ్రామంలో తేలుకంటి విజయ-మురళి దంపతుల కూతురు సౌజన్యను జీపీ ఉద్యోగుల జేఏసీ నాయకుడు కొమురెల్లి శ్రీనివాస్ తదితరులు సన్మానించారు. లలిత, బాబుగౌడ్, నాగయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి అండర్ 14 విభాగం ఖోఖో పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీఈఓ రాము తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన 13మంది వరంగల్‌లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పోటీలకు వెళ్లినట్లు వివరించారు.

చేయూత

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ పరిధి అంగన్‌వాడీ కేంద్రానికి తరుచూ పాములు, కోతుల బెడద నెలకొనగా .. సమస్యను గుర్తించిన స్థానిక వెలుగు యూత్ సొసైటీ యువకులు ఆదివారం ప్రధాన గుమ్మానికి మెష్‌డోర్ ఏర్పాటు చేసి ఔదార్యం చాటారు. అంగన్‌వాడీ టీచర్ తాళ్లపల్లి అరుణ కేంద్రంలోని మూత్రశాలల సమస్య వివరించగా తమవంతుగా పరిష్కరిస్తామని యూత్ సభ్యులు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు విరాళం

చిల్పూరు: చిన్నపెండ్యాలలో నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే భక్త మార్కండేయ బ్రహ్మోత్సవాలకు గ్రామానికి చెందిన తాళ్లపల్లి క్రాంతికుమార్-రమ్యలు రూ.16,116లను నిర్వాహకులకు ఆదివారం విరాళంగా అందజేశారు.

ఒకే పార్టీలో ఇద్దరు అధ్యక్షులు

- అంకుషాపూర్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు

తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నాయకుల మధ్య వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి.గ్రామ శాఖ కమిటీల ఏర్పాటులో విభేదాలు బహిర్గతమవుతుండగా కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. మండల అధ్యక్షుడి ప్రమేయం లేకుండానే పాత, కొత్త నాయకులు వేరువేరుగా గ్రామశాఖ కమిటీని ఎన్నుకోవడంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి హస్తవ్యస్తంగా తయారైంది. సోషల్ మీడియా వేదికగా ఒకరికొకరు నిప్పులు చెరుక్కుంటున్నారు. నాయకుల మధ్య రోజురోజుకూ విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీలో కొత్తగా చేరిన నాయకులు వ్యవహరిస్తున్న తీరు పార్టీ సీనియర్ నాయకులకు, మండల అధ్యక్షుడికి తలనొప్పిగా మారింది. నేతల మధ్య సమన్వయం లేక పోవడంతో ద్వితీయశ్రేణి నాయకులు తలలుపట్టుకుంటున్నారు. అంకుషాపూర్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల విభేదాలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీకి భారీగా నష్టం జరుగుతుందని కార్యకర్తలు వాపోతున్నారు. వెంటనే డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చొరవ తీసుకొని నాయకుల మధ్య సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు.

సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేపట్టాలి



చిల్పూరు: బీజేపీ సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టాలని ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం సభ్యత్వ నమోదును బీజేపీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. శ్రీనివాస్, శ్రీనివాస్, రవి, అశోక్, రమేశ్, గణేష్ పాల్గొన్నారు.

'రిజర్వేషన్ అమలు చేయాలి'

పాలకుర్తి టౌన్: జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ-ఏ సామాజిక తరగతులకు కేటాయించాలని ప్రజా సంఘల జిల్లా నాయకులు ఎదునూరి మదార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్దంగా వ్యవసాయమార్కెట్ పాలక మండలి చైర్మన్‌ను నియమించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాని మదార్ డిమాండ్ చేశారు. పాలక మండలి నియమాకం రిజర్వేషన్లను ప్రభుత్వం జీఓ విడుదల చేసిందని, ఇందులో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ-ఏ సామాజిక తరగతులకు కేటాయించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్దంగా బీసీ-డీకి చెందిన శివరాజు యాదవ్‌ను ఏ విధంగా నియమిస్తారని ఉన్నతాధికారులను ప్రశ్నించారు. బీసీ-ఏకు చెందిన వారిని చైర్మన్‌గా నియమిచాని కోరారు. మేదరి సంఘం మండల అధ్యక్షులు రేపాల అశోక్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు గొల్లపల్లి సోమేశేఖర్,ప్రధాన కార్యదర్శి జంపాల కృష్ణ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

జనగామ రూరల్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సీఐ దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రాల పేరుతో భయాందోళనకు గురి అయిన విద్యార్థులను భ్రమలను తొలగించడానికి మండలంలోని పెంబర్తి గ్రామంలో మహాత్మా జోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో అవగాహన, మ్యాజిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ దామోదర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మాయాలేదు మంత్రం లేదు ఉన్నదంతా సైన్సే అని, ప్రజలను నిత్యం చైతన్య వంతం చేస్తున్న జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని అన్నారు. చంద్రయ్య మ్యాజిక్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, ఎంఈఓ రాజేందర్, ఉమాదేవి, యాదగిరి, చంద్రశేఖర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ దామోదర్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

రాజ్యాధికారమే లక్ష్యంగా ఏకం కావాలి

స్టేషన్‌ఘన్‌పూర్: బహుజనుల రాజ్యాధికారం కోసం బహుజనులందరూ ఏకం కావాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాన్షీరామ్ ఆశయాల సాధనకు బహుజనులందరూ ఐక్య పోరాటాలు చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా గువ్వల భిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారిగా రాజ్‌కుమార్, కార్యదర్శులుగా కిరణ్‌కుమార్, వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కబ్జాకు గురైన ఆర్టీసీ స్థలంపై ఎమ్మెల్యే స్పందించాలి

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలం కబ్జాకు గురైన విషయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే స్పందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెపాటి జైపాల్ రెడ్డి అన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్ వద్ద కబ్జాకు గురైన ఆర్టీసీ స్థలాన్ని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి అదివారం సందర్శించి మాట్లాడారు. సుధాకర్, రాజ్‌కుమార్, శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

లింగాలఘణపురం: మండలంలోని మాణిక్యాపురంలో ఇటీవల మృతి చెందిన ముమ్మాడి రాంబ్రహ్మం కుటుంబానికి ఆదివారం గ్రామ యువకులంతా కలిసి రూ.14వేల సాయం అందజేశారు. బాధిత కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో యువకులంతా కలిసి మానవతాదృక్పదంలో ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో చౌదరిపెల్లి సతీష్, బండ అంజనేయులు పాండరి, విజయ్, ప్రశాంత్, రాజేశ్, హరీశ్, బలరాజు, బానుచందర్ ఉన్నారు.

కొత్తకాలనీలో..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్తకాలనీలో మృతి చెందిన రాసాల రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తోటకూరి పాండుకృష్ణ ఆర్థికసాయం అందించి పరామర్శించారు. విజయ డైరీ పాలకవర్గం జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డి, ఉప్పలయ్య, గంగరాజు ఉన్నారు.

నేడు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన

పాలకుర్తి టౌన్: ఈనెల 21న పాలకుర్తి మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతు మృతి చెందిన గిరిజన యువకుడు లకావత్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించడానికి సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ పాలకుర్తికి రానున్నారు. మండలంలోని కొండాపురం శివారు మేకల తండాలో మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తారు.